# బాలల బంగారు భవిష్యత్‌కు బాటలు వేయాలి

**❖ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు మెరుగుపర్చాలి**

**❖ప్రముఖ సినీ హీరో నరేష్**



ఖమ్మం కల్చరల్, అక్టోబర్ 28 ప్రభాతవార్త:

రేపటి పౌరులైన బాలల బంగారు భవిష్యత్‌కు బాటలు వేయాలని ప్రముఖ సినీ హీరో నరేష్ అన్నారు. ఆదివారం స్థానిక ఐఎంఏ హాల్ లో జరిగిన యునిటేడ్ నేషన్ మోడల్ చిల్డ్రన్ అండ్ యూత్ పార్లమెంట్ ,ఇనగురేషన్ ఆఫ్ డిస్ట్రిక్ లెవల్ చిల్డ్రన్ పార్లమెంట్ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. పిల్లల భవితను పాఠశాల తీర్చిదిద్దుతుందని అటు వంటి ప్రభుత్వ పాఠశాలలు అసౌకర్యాలతో కొట్టుమిట్టడుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలలో కనీసం మరగుదొడ్ల సదుపాయం లేక పోవడం దురదృష్ట కరమని ఆయన చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పాఠశాలలను బలోపేతం చేసేందుకు కనీస సదుపాయాలను కల్పించాల్సి అవసరం ఎంతైన ఉందన్నారు. కార్పోరేటు విద్య ఖరీదైందని పేద మధ్యతరగతి బాలబాలికలు చదువుకోలేక పోతున్నరని ఆయన పేర్కొన్నారు. విద్యహక్కు చట్ట ప్రకారం పాఠశాల అభివృద్ధికి ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధను కనపర్చాలని ఆయన సూచించారు. అన్ని వర్గాలకు విద్య అందించడం ప్రభుత్వ బాధ్యత అని ఆయన గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో సంఘ సేవకులు డాక్టరు అన్నం శ్రీనివాస్‌రావు, సామాజికవేత్త కడవెండి వేణుగోపాల్ ను సినిమా హీరో నరేష్ ఘనంగా సత్కరించారు. పిల్లల కోసం సేవలు చేస్తున్న సంస్థ వ్యవస్థాపకులు షేక్ సాధిక్ పాషా ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఏలూరి శ్రీనివాసరావు ,150 మంది పిల్లలు పాల్గొన్నారు.